GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.

వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

Spot Speed NEWS

epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 351 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 30.06.2025 | పేజీలు : 3

# 'జూబ్లీహిల్స్'పై పార్టీల ఫోకస్

## ఉప పోరులో నిలిచేదెవరో? గెలిచేదెవరో.?



### సిట్టింగ్ నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు

**టీ మీడియా జూన్ 29 ,హైదరాబాద్ బ్యూరో :** మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ఈ స్థానాన్ని ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ఉన్న అధికార పార్టీ, బలమైన అభ్యర్థిని బరిలో దింపే కసరత్తును ప్రారంభించింది. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని పూర్వవైభవం దిశగా అడుగులు వేయాలన్న నిశ్చయంతో ఉంది బీఆర్ఎస్. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంస్మరణ సభలను డివిజన్ల వారీగా నిర్వహిస్తూ నేతలు ఐక్యతను చాటుతున్నారు. ఉప ఎన్నికపైనే అన్ని పార్టీల దృష్టి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తేదీ వెలువడనప్పటికీ ప్రధాన పార్టీలు ఎన్నికపై నజర్ పెట్టాయి. వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసే పనిలోపడ్డాయి. శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమైంది. డిసెంబర్ లోపు కేంద్ర ఎన్నికల సంఘం ఉపఎన్నికను పూర్తి చేయనుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జూబ్లీహిల్స్ సీటును కాంగ్రెస్ గెలవలేదు. వరుసగా మూడు దఫాలుగా మాగంటి గోపినాథ్‌నే గెలుపొందారు. ఇప్పుడు ఆయన మరణంతో జరుగనున్న ఉపఎన్నికలో ఎలాగైనా విజయం సాధించాలని కాంగ్రెస్ ధృఢ నిశ్చయంతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉపపోరులో విజయాన్ని ఈ ఎన్నికలోనూ పునరావృతం చేయాలని భావిస్తోంది. పెద్ద సంఖ్యలో ఆశావహులు : జూబ్లీహిల్స్ బరిలో నిలిచేందుకు కాంగ్రెస్‌లో నేతలు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరుస్తున్నారు. 2023లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన అజారుద్దీన్, తిరిగి తనకే టికెట్ ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నవీన్ యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఫయీమ్ ఖురేషి, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, మైనంపల్లి హనుమంతరావు, బండి రమేశ్, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి పోటీకి సిద్ధమంటూ పీసీసీకి సంకేతాలు పంపిస్తున్నారు. ఐతే ఇప్పటికే పలువురు నాయకులు సీఎంతో సమావేశమై జూబ్లీహిల్స్ టికెట్ విషయమై మాట్లాడినట్లుగా తెలుస్తోంది. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు రోహిన్ రెడ్డి పోటీకి సీఎం వద్ద ఆసక్తి కనబర్చగా, అభ్యర్థిని అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపినట్లు సమాచారం. మరికొందరు నాయకులకు ముఖ్యమంత్రి ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

### బీఆర్ఎస్‌కు ప్రతిష్ఠాత్మకం కానున్న ఎన్నిక

ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితికి జూబ్లీహిల్స్ ఎన్నిక ప్రతిష్ఠాత్మకం కానుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లోఫలితాలు ప్రతికూలంగా వచ్చినప్పటికీ, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మాత్రం అనుకూల ఫలితాలు వచ్చాయి. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నుంచి వరుసగా మూడుసార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. మొదట తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందిన ఆయన, తర్వాత గులాబీ పార్టీలో విలీనమై పోటీ చేసి గెలుపొందారు. హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా కూడా గోపీనాథ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఆకస్మిక మరణంతో రానున్న ఉప ఎన్నికలో అభ్యర్థిని గెలిపించుకోవడం గులాబీ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ నేతృత్వంలో వంద స్థానాలు ఖాయమని నేతలు చెప్తూ వస్తున్నారు. రాజధానిలో బీఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని అంటున్నారు. ఈ తరుణంలో జరుగుతున్న ఉప ఎన్నికలో పార్టీ అభర్థిని గెలిపించుకోవడం గులాబీ పార్టీకి చాలా ముఖ్యం. ఉప ఎన్నికలో గెలుపుపై బీఆర్ఎస్ దీమా : గోపీనాథ్ మరణించినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తోంది. మాగంటి కుటుంబానికి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాసోజు శ్రవణ్‌లకు నియోజకవర్గ సమన్వయ బాధ్యతలను అప్పగించారు. గోపీనాథ్ కుటుంబానికి పూర్తి అండగా ఉంటామన్న బీఆర్ఎస్, దశ దిన కర్మను పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని డివిజన్లలో సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే షేక్?పేట డివిజన్‌లో సంస్మరణ సభ జరగగా, ఆదివారం వెంగళ్‌రావునగర్ డివిజన్‌లో నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీలు పోచంపల్లి, దాసోజుతో పాటు మాగంటి సతీమణి సునీత, స్థానిక ముఖ్యనేతలు అందరూ సభలకు హాజరవుతున్నారు. మాగంటి సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెబుతూ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తిరిగి వచ్చిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకలాపాలు, ఉప ఎన్నికపై దృష్టి సారిస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.అటు బీజేపీ సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టినట్లు తెలుస్తోంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్ని గెలుచుకున్న అదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల ముంగిట జరగనున్న ఈ ఉపపోరులో కమలదళం జెండా ఎగుర వేయాలనుకుంటోంది.

---

# దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

## కేంద్రమంత్రి అమిత్ షా

**టీ మీడియా జూన్ 29 , నిజామాబాద్:** రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారని కేంద్రమంత్రి అమిత్‌షా గుర్తు చేశారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందన్నారు. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని ఆయన చెప్పారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయని వివరించారు. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుందని అమిత్ షా వెల్లడించారు.తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం : తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని అమిత్? షా దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైందని తెలుస్తోందని వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారని చెప్పారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్‌షా వెల్లడించారు. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని ఆయన అన్నారు.దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం : మావోయిస్టులు (నక్సలైట్లు) తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 'పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో ఆదేశానికి, ప్రపంచానికి తెలిసింది అని అమిత్?షా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాకుండా దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండని అక్కడ ఉన్న సభికుల్ని ఉద్దేశించి అమిత్‌షా అన్నారు. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కోరారు. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్?షా పిలుపునిచ్చారు. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారంతా జన జీవన స్రవంతిలోకి వచ్చేసినట్లు గుర్తుచేశారు.



### బీఆర్ఎస్‌పై మండిపడిన అమిత్‌షా

బీఆర్ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందా లేదా? అని ప్రజలను అమిత్ షా ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి పోలేదు అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కార్యాక్రమానికి హాజరయ్యారు.

---

# భద్రాద్రి ఆదివాసి మహిళలకు

- ప్రధాని మోదీ అభినందన



**టీ మీడియా జూన్ 29 ,భద్రాచలం:** మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. అంతేకాకుండా ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు.భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు. శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ-WHO నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు.చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు.

స్వేచ్ఛ నన్ను భర్తగా ఊహించుకుంది 2లో..

ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం 2లో..

- రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపులు

జూలై 1 నుంచి సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల సమ్మె 3లో..

---

# మృత్యు' ప్రాంతాలను గుర్తించి చెప్పండి

## - రాష్ట్ర పోలీసులకు కేంద్రం లేఖ



**టీ మీడియా జూన్ 29 ,ఢిల్లీ బ్యూరో :** రాష్ట్రంలో నానాటికీ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం ముందుకు వచ్చింది. జాతీయ రహదారులపై అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్)ను గుర్తించాలంటూ రాష్ట్ర పోలీసు విభాగానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ లేఖ రాసింది. దాంతో పోలీస్‌స్టేషన్ల వారీగా వివరాలు సేకరించే పని ప్రారంభమైంది. దీనిలో భాగంగా హైవేలపై అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ప్రమాదాలకు కారణాలను విశ్లేషిస్తారు. ఆపై వాటి వివరాలను కేంద్రానికి పంపుతారు. ఆయా ప్రాంతాలకు తగ్గట్టుగా చర్యలు చేపట్టేందుకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది.

ప్రమాదాల్లో 8, మరణాల్లో 9వ స్థానంలో రాష్ట్రం దేశంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు, మరణాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. అత్యధిక ప్రమాదాల్లో 8వ స్థానంలో, మరణాల్లో 9వ స్థానంలో ఉంది. ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న వాహనాలతో రహదారులు కిటకిటలాడుతున్నాయి. ఒక్క విజయవాడ-హైదరాబాద్ హైవేలోనే ఏకంగా గంటకు వెయ్యికి పైగా వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఈ రద్దీ ప్రతి సంవత్సరానికీ కనీసం ఐదు శాతం చొప్పున పెరిగిపోతోంది.రాష్ట్రంలోని హైవేలు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. పండగలు, ఇతర సెలవుల్లో అయితే సాధారణ ట్రాఫిక్‌కు కనీసం 10 రెట్లు ఎక్కువ నమోదవుతుంటుంది. ట్రాఫిక్ పెరుగు తున్న కొద్దీ ప్రమాదాల తీవ్రత కూడా పెరుగుతుంటుంది. మన రాష్ట్రంలో గత సంవత్సరం 25,934 ప్రమాదాలు జరిగాయి. వాటిలో 7,281 మంది మరణించారు. మన రాష్ట్రంలో హైవేలపై జరిగే ప్రమాదాల్లో మరణాల సంఖ్య ఎక్కువ. అందుకే ఈ ప్రమాదాల నివారణపై కేంద్రం దృష్టి సారించింది.

**930 బ్లాక్ స్పాట్లు**

రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లే కాదు, రోడ్లపై ఉండే పరిస్థితులూ కారణమవుతున్నాయి. రోడ్లు ఇరుగ్గా ఉండటం, జంక్షన్ల వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం, వాహనాల పరిమాణానికి, వేగానికి తగ్గట్టు రోడ్లు నిర్మించకపోవడం ముఖ్యంగా మలుపులు, వంపులు తిరిగి ఉండటం దీనికి ప్రధాన కారణాలు. తెలంగాణలో జాతీయ రహదారులపై 930 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. సిగ్నల్ వ్యవస్థ నెలకొల్పడం, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు వెడల్పు, వాహనాల వేగ నియంత్రణ వంటి చర్యలు చేపట్టనున్నారు.

---

# రూ.500లకే వంట గ్యాస్

- లేట్ అయినా ఖాతాల్లోకి జమ
- రూ.16.05 కోట్ల చెల్లింపులు



**టీ మీడియా జూన్ 29 ,హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్? సిలిండర్?ను రూ.500లకే సరఫరా చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు రాయితీ డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ నగదు ప్రతీ నెల కాకుండా రెండు, మూడు నెలలకు ఒకసారి విడుదల చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఈ నెల 25వ తేదీ వరకు సిలిండర్లు తీసుకున్న లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులను చేసేశారు.గ్యాస్ రాయితీ పథకం ప్రారంభమైన తొలినాళ్లలో నెలనెలా సక్రమంగానే డబ్బులను చెల్లించారు. కొందరు లబ్ధిదారులు ఖాతా నంబర్లు, ఆధార్ నంబర్లు తప్పుగా ఇవ్వడంతో వారికి చెల్లింపులు అనేవి నిలిచిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వ సూచనతో లబ్ధిదారులు వినియోగంలో ఉన్న బ్యాంకు ఖాతా నంబర్లను ఆయా ఏజెన్సీలకు ఇవ్వడంతో వారికి కూడా రాయితీ డబ్బులు అనేవి జమ అయ్యాయి. ఈ రాయితీ డబ్బులు కొందరికి ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ కాగా మరికొందరికి ఫిబ్రవరి వరకు జమ అయ్యాయి. **మూడు, నాలుగు సిలిండర్ల రాయితీ ఒకేసారి :** గతేడాది నవంబరు వరకే మరికొందరు లబ్ధిదారులకు డబ్బులను చెల్లించారంటున్నారు. అయితే లబ్ధిదారులు ఏజెన్సీలకు ఇచ్చిన బ్యాంకు ఖాతాలను సరిచూసుకుంటే ఎప్పటి వరకు డబ్బులు జమయ్యాయని తెలుసుకునే వీలుంది. రాయితీ డబ్బులు లబ్ధిదారులందరికీ ఒకేసారి జమ కాకపోవడంతో ఇబ్బందులు సైతం ఎదురవుతున్నాయి. నగదు జమకాని లబ్ధిదారులు గ్యాస్? ఏజెన్సీల వద్ద గొడవకు దిగుతున్నారు. అంతే కాదు ఒక్కో లబ్ధిదారుకు మూడు, నాలుగు సిలిండర్ల రాయితీ ఒకేసారి జమవుతోంది. కాస్త ఆలస్యం అయినా మరుసటి నెలలో నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

### లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీఎల్ ద్వారా బదిలీ

ఈ లెక్కన చూసుకుంటే నిజామాబాద్? జిల్లాలో 1,50,131 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరు 5,58,981 గ్యాస్? సిలిండర్లను తీసుకున్నారు. వీరు ఇలా తీసుకున్న సిలిండర్లకు రాయితీ నగదును ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీఎల్ ద్వారా నగదును బదిలీ చేశారు.

# దేశ భద్రతను గాలిగాలికి... నిధులు ఉన్నా బంకర్లు నిర్మించకుండా నిర్లక్ష్యం

**టీ మీడియా జూన్ 29 ,ఢిల్లీ బ్యూరో:**
జమ్మూకశ్మీర్‌లో భూగర్భ బంకర్ల నిర్మాణంపై సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) దరఖాస్తుల్లో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. అండర్ గ్రౌండ్ బంకర్ల నిర్మాణానికి గత ఐదేళ్లలో జమ్మూకశ్మీర్‌కు కేంద్ర సర్కారు మంజూరు చేసిన నిధుల్లో సగ భాగం వినియోగించనే లేదని వెల్లడైంది. జమ్మూకు చెందిన సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కార్యకర్త రమణ్ కుమార్ జమ్మూకశ్మీర్ హోం శాఖ నుంచి ఈ సమాచారాన్ని సేకరించారు. దీని ప్రకారం 2020 - 2021 నుంచి 2024 - 2025 మధ్యకాలంలో జమ్మూకశ్మీర్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.242.77 కోట్లను భూగర్భ బంకర్ల నిర్మాణానికి మంజూరు చేసింది. అయితే ఇప్పటివరకు ఇందులో 46.58 శాతం నిధులను వినియోగించనే లేదు. ఆపరేషన్ సిందూర్ వేళ జమ్మూకశ్మీర్‌లోని జనావాసాలను పాక్ బలగాలు లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో అక్కడి ప్రజల ప్రాణాలకు భద్రత ప్రశ్నార్థకంగా మారింది. అండర్ గ్రౌండ్ బంకర్లు సిద్ధంగా ఉంటే, సైనిక ఘర్షణలు చెలరేగినప్పుడు ప్రజలు వాటిలోకి వెళ్లి దాక్కునే అవకాశం ఉంటుంది. ఈ దీర్ఘకాలిక విజన్‌తోనే గత ఐదేళ్లలో పెద్దఎత్తున నిధులను జమ్మూకశ్మీర్‌కు కేంద్రం కేటాయించింది. అయితే వాటిని జమ్మూకశ్మీర్ పాలనా యంత్రాంగం వినియోగించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల భద్రతతో ముడిపడిన భూగర్భ బంకర్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం తగదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.



**ఖర్చు చేసింది రూ.129.67 కోట్లే**
ఆర్‌టీఐ నివేదిక ప్రకారం, 2020 - 2021 నుంచి 2024 - 2025 మధ్యకాలంలో జమ్మూకశ్మీర్‌కు రూ.242.77 కోట్లు కేంద్రం నుంచి మంజూరయ్యాయి. అయితే ఇందులో రూ.129.67 కోట్లనే (53.42 శాతం నిధులు) బంకర్ల నిర్మాణ పనులకు వెచ్చించారు. మిగతా 46.58 శాతం నిధులన్నీ ప్రభుత్వ ఖాతాల్లోనే మూలుగుతున్నాయి. అండర్ గ్రౌండ్ బంకర్ల నిర్మాణ ప్రాజెక్టు కోసం 2020-21లో కేంద్రం రూ.69.18 కోట్లను మంజూరు చేయగా రూ.48 కోట్లనే ఖర్చు చేశారు. 2021-22లో రూ.41 కోట్లను మంజూరు చేయగా, రూ.33 కోట్లనే వెచ్చించారు. 2022-23లో రూ.81 కోట్లను మంజూరు చేయగా, రూ.22 కోట్లను ఖర్చు చేశారు. 2023-24లో రూ.25 కోట్లను మంజూరు చేయగా రూ.8 కోట్లను ఖర్చు చేశారు. 2024-25లోనూ రూ.25 కోట్లనే మంజూరు చేయగా రూ.16 కోట్లను వెచ్చించారు.

**రాజౌరి, పూంఛ్, సాంబా, కథువా జిల్లాలు టాప్**
బంకర్ల నిర్మాణానికి జమ్మూకశ్మీర్‌కు మంజూరైన నిధులను అత్యధికంగా వినియోగించుకున్న జిల్లాగా రాజౌరి నిలిచింది. ఈ జిల్లాలో రూ.78.05 కోట్లతో అండర్ గ్రౌండ్ బంకర్లు నిర్మించారు. పూంఛ్ జిల్లాలో రూ.44.56 కోట్లు, సాంబా జిల్లాలో రూ.42.09 కోట్లు, కథువా జిల్లాలో రూ.37.20 కోట్లు, జమ్మూలో రూ.17.51 కోట్లు, కుప్వారాలో రూ.14.85 కోట్లు, బందిపొరలో రూ.4.33 కోట్లు, బారాముల్లాలో రూ.4.15 కోట్లతో బంకర్లను నిర్మించారు.

**పెద్దఎత్తున నిధులు**
2020 సంవత్సరానికి ముందు కూడా జమ్మూకశ్మీర్‌లో వ్యక్తిగత, కమ్యూనిటీ బంకర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులను అందించినట్లు ఆర్‌టీఐ నివేదికతో వెల్లడైంది. 2018-2019లో సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంటనున్న భారతదేశ గ్రామాలు లక్ష్యంగా పాకిస్తాన్ దళాలు విచక్షణారహితంగా షెల్లింగ్ చేశాయి. దీనిపై ఆనాడు స్పందించిన కేంద్ర సర్కారు ఎల్‌ఓసీ వెంటనున్న గ్రామాల్లో 14,460 వ్యక్తిగత, కమ్యూనిటీ బంకర్ల నిర్మాణానికి రూ.415.73 కోట్లను మంజూరు చేసింది. వీటిలో 7,298 బంకర్లను పూంఛ్, రాజౌరి జిల్లాల్లో ఎల్‌ఓసీ వెంటనున్న గ్రామాలకు, మిగతా 7,162 బంకర్లను జమ్మూ, కథువా, సాంబా జిల్లాల్లో అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోని గ్రామాలకు కేటాయించింది. తదుపరిగా ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా, బందిపొర, కుప్వారాలలో ఉన్న సున్నిత ప్రాంతాలకు మరో 4వేలకుపైగా బంకర్లను కేంద్రం మంజూరు చేసింది.

**సరిహద్దు గ్రామాలు అత్యంత సున్నితం**
పాకిస్తాన్‌తో భారతకు 3,323 కి.మీ బార్డర్ ఉంది. ఇందులో 221 కి.మీ అంతర్జాతీయ సరిహద్దు, 744 కి.మీ సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) జమ్మూకశ్మీర్ పరిధిలోనే ఉంటాయి. అందుకే భారత్-పాక్ సైనిక ఘర్షణలు జరిగినప్పుడల్లా జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లోని జనావాసాలు ప్రతికూలంగా ప్రభావితం అవుతుంటాయి. అటువంటి క్లిష్ట సమయాల్లో అక్కడి ప్రజలకు అండర్ గ్రౌండ్ బంకర్లు లైఫ్ లైన్‌లాగా పనికొస్తాయి.

**ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగాం!**
"ప్రస్తుతం భారత్ -పాక్ బార్డర్‌లోని గ్రామాల్లో 9,500 బంకర్లు ఉన్నాయి. గత నెలలో భారత్ - పాక్ ఘర్షణ వేళ ఆయా బంకర్లు ఎంతోమంది విలువైన ప్రాణాలను కాపాడాయి. ఫలితంగా ప్రాణనష్టం తగ్గింది. పాక్ దాడుల్లో సరిహద్దు గ్రామాల్లోని ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, బంకర్ల వల్ల ప్రాణ నష్టాన్ని చాలావరకు తగ్గించగలిగాం" అని జమ్మూకశ్మీర్ చీఫ్ సెక్రెటరీ అటల్ దుల్లూ అన్నారు.



## సాయిచందు కాంస్య విగ్రహ ఆవిష్కరణ

- పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో:**
మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అమర్ చింత గ్రామములో అంగరంగ వైభవంగా తెలంగాణ ఉద్యమ కెరటం తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలను జాగృతి చేసిన సాయిచంద్ కాంస్య విగ్రహ ఆవిష్కరణలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిచందు నాకు సోదర సమాన సోదరుడు అని తెలంగాణ ఉద్యమాన్ని తన పాటలతో పతాక స్థాయిలో తీసుకెళ్లిన అమరజీవి సాయిచందు అని కొనియాడారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు,తెలంగాణ ప్రజల గుండెల్లో సాయిచందు చిరస్మరణీయుడు అని అన్నారు.వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ హీటర్ షాక్ కొట్టి యువకుడి మృతి



**టీ.మీడియా,జూన్29,చింతూరు:**
చింతూరు మండలం లోని వంకగూడెం గ్రామం లో ఆదివారం విషాదం చోటు చేసుకొంది. మడివి క్రిష్ణ (24) విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. వేడి నీళ్లు కాసేందుకు బకెట్లో ఉంచిన హీటర్ బయటకు తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతి చెందాడన్నారు. అతని తండ్రి చిన్న వయసులోనే మృతి చెందగా చేతికి అంది వచ్చిన కుమారుడు మృతి తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**టీ మీడియా, జూన్ 29, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఆదివారం మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్కేసిఈఆర్ క్లబ్ లో ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయుడు మునీర్ జ్ఞాపకార్థంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కరీంనగర్ లోని ప్రముఖ రెనే హాస్పిటల్,మంచిర్యాల మేడి లైఫ్ శరత్,మాక్స్ విజన్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.వైద్య పరీక్షలో సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు ఇవ్వడంతో పాటు అధిక సమస్యలు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కార్డు,ఇన్సూరెన్స్ ఉన్నవారు తమ యొక్క ఆసుపత్రి యాజమాన్యం వారికి పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రత్యేక వైద్య నిపుణులు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, ఈసీజీ, టుడిఈకో, కంటి పరీక్షల నిపుణుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, కమిషనర్ రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లతో పాటు పుర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## పట్టణ మున్నూరు కాపు సంఘం ఎన్నిక

- అధ్యక్షులుగా గాండ్ల సమ్మయ్య

**టీ మీడియా, జూన్ 29, రామకృష్ణాపూర్:**



రామకృష్ణాపూర్ పట్టణ మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఆదివారం కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి అలుగుల సత్తయ్య ,గౌరవ అధ్యక్షులు రామిడి కుమార్,ముఖ్యసలహాదారు పల్లె రాజు,సలహాదారులు కోల శ్రీనివాస్, దామర కొండ భీమయ్య,ఉపాధ్యక్షులు ఆత్మకూరు మహేందర్,ఆశణవేని సత్యనారాయణ ,మెట్ట సుధాకర్, పానుగంటి సత్తయ్య,కోశాధికారి మేకల సురేందర్,కార్యదర్శులు ఉప్పరి చంద్రమౌళి, పెరిక క్రాంతి, వీరమల్ల రాజయ్య, రెంటం రవి, సహాయ కార్యదర్శులు ఇందూరు నారాయణ, శామంతుల రాజన్న, రామిడి రాజన్న, రాంశెట్టి లక్ష్మణ్,ప్రచార కార్యదర్శి నరేడ్ల వెంకన్న,ఎగ్జిక్యూటివ్ మెంబర్ పడాల నరసయ్య ఎన్నుకున్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**టీ మీడియా, జూన్ 29,ఖమ్మం :**



స్వర సుధా మ్యూజిక్ యూనిట్ ఖమ్మం వారి 33వ వార్షికోత్సవ సందర్భంగా 29.6.205 న ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సంగీత విభవాని ప్రేక్షకులను ఎంతగానో అల్లరించి నిర్వాహకులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సృజనహిత డాక్టర్ శ్రీమతి వనం కృష్ణవేణి, ప్రత్యేకంగా సన్మా గ్రహీత శ్రీమతి పూసలూరి శ్రీలత గారికి ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసినారు నెల నెల వెన్నెల అధ్యక్షులు ఎస్ కుమార్ గారు పాల్గొన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కే మాధవరావు ఉపాధ్యక్షులుగా వి.వి రెడ్డి కోశాధికారి పి.జే వినయ్ కుమార్ వేదిక పర్యవేక్షకులు పిన్నెల్లి యాదగిరి తదితరులు కార్యక్రమంలో గాయనీ గాయకులు కీర్తన బి ప్రియాంక, వి. రేవతి, జనార్ధన్, స్వప్న, రాయపోలు సుబ్రహ్మణ్యం ఆర్ మధు గానం చేసి ప్రేక్షకుల అందించారు కార్యక్రమంలో పాల్గొంటారు. పాల్గొన్న ప్రేక్షక దేవుళ్లకు ప్రజలందరూ అభినందనలు తెలియజేస్తున్నాను

## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా,జూన్ 29,మేడ్చల్:**




జీడిమెట్ల 132 డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023 లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణకుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ నన్ను భర్తగా ఊహించుకుంది

- పూర్ణచందర్ లెట్టర్ వైరల్

**టీ మీడియా జూన్ 29 ,హైదరాబాద్ బ్యూరో:**
ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకోవడానికి పూర్ణచందర్ అనే వ్యక్తి ప్రధాన కారణం అని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయన ప్రతిస్పందనగా ఓ ఐదు పేజీల లేఖను విడుదల చేశారు.అందులో స్వేచ్ఛ నన్ను భర్తగా ఊహించుకుంది .తమ మధ్య జరిగింది ఇదే అంటూ పూర్తి వివరాలు పొందుపరిచారు. అంతేకానీ తాను ఆత్మహత్యకు ఎలా కారణం అవుతానని ఆ రాసుకు వచ్చారు

**లేఖలో ఏముంది?**
పూర్ణచందర్ విడుదల చేసిన ఆ లేఖలో 2009 నుంచి తనకు స్వేచ్ఛతో స్నేహం ఉందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో స్నేహం కారణంగా ఆమె కొన్ని వ్యక్తిగత విషయాలు కూడా తనతో పంచుకునేదన్నారు. అయితే స్వేచ్ఛకు మొదటి వివాహం అప్పటికే అయ్యిందని ఆ తర్వాత ఆమె వ్యక్తిగత కారణాలవల్ల విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, 2017లో రెండో వివాహం కూడా చేసుకుందని దురదృష్టవశాత్తు అతని నుంచి కూడా ఆమె విడాకులు తీసుకున్నారన్నారు. ఈ రెండు పెళ్లిళ్లతో తను ఎలాంటి సంతోషం పొందలేదని పూర్ణచందర్ రాసుకొచ్చారు.స్వేచ్ఛ తల్లిదండ్రులు జనశక్తి కార్యకర్తలుగా పని చేస్తూ ఉండేవారు. అన్నా వదినల సంరక్షణలోనే వాళ్ళు వదిలేసారని సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే తనని చూడడానికి వచ్చేవారని స్వేచ్ఛ చెప్పినట్లుగా పూర్ణచందర్ అన్నారు. ఈ నేపథ్యంలో 2020 నుంచి స్వేచ్ఛ పూర్ణచందర్ కు మరింత దగ్గరైనట్లు కూడా ఆయన ఈ లేఖలో రాసుకొచ్చారు. ప్రధానంగా స్వేచ్ఛ ఆత్మహత్యకు కారణం పూర్ణచందర్ అని స్వేచ్ఛ తండ్రి ఆరోపణలను ప్రతిస్పందనగా ఈ సుదీర్ఘ లేక పూర్ణచందర్ విడుదల చేశారు .అయితే



తరచుగా స్వేచ్ఛ తల్లిదండ్రుల మధ్య గొడవలు తట్టుకోలేక రాంనగర్ వద్ద ఇల్లు తీసుకుందని చెప్పారు. ఆ తర్వాత తన కుమార్తెను కూడా తన వద్దకు తీసుకువచ్చింది. అయితే తండ్రి స్థానంలో ఆమె కూతురు బాధ్యతలు కూడా తనే తీసుకున్నట్లు పూర్ణచందర్ తెలిపారు. ఇక స్వేచ్ఛ డిప్రెషన్ కి గురై మానసిక ఆవేదన నుంచి బయటపడటానికి కూడా అనేకసార్లు ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆయన చెప్పారు. స్వేచ్ఛ పాప ఇద్దరు కష్టపడకూడదు అని దాదాపు రూ.5 లక్షల వరకు ఖర్చు చేసి పాప మెచ్యూరిటీ ఫంక్షన్ కూడా ఆయన నిర్వహించినట్లు తెలిపారు.అంతేకానీ, స్వేచ్ఛ తో గాని ఆమె కూతురుతో గాని తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. ఆత్మహత్యకు స్వేచ్ఛ సూసైడ్ కి ముందు రోజు స్వేచ్ఛ తండ్రి ఇంటికి వచ్చి ఆమెను చాలా అవమానకరంగా మాట్లాడారు. 'రెండేళ్లకోసారి ఇతను మీ అల్లుడు అని చెబితే నాకు తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. డబ్బు లేకపోయినా గౌరవం కోల్పోలేనని' ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమె తనతో చెప్పుకొని ఏడ్చిందని అన్నారు పూర్ణచందర్. ఆయన పేరుపై విడుదల లేక ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం

- రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపులు

**టీ మీడియా జూన్ 29 ,హైదరాబాద్ బ్యూరో:**
బీజేపీ నాయకుడు, ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. 'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ 2 వేర్వేరు నంబర్ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 బృందాలు రంగంలోకి దిగాయన్నట్లుగా వారు తెలిపారు. తమ టీమ్‌లు హైదరాబాద్ నగరంలో ఉన్నాయని, మరికాసేపట్లో చంపేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకోవాలని రఘునందన్?రావుకు సవాల్? విసిరారు. తమ ఫోన్లు ట్రేస్ చేసేందుకు యత్నిస్తున్నారని, తమ సమాచారం దొరకదని చెప్పారు. ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని మావోయిస్టులు కాల్? చేసి బెదిరింపులకు పాల్పడినట్లుగా తెలిసింది.జూన్? 23న రఘునందన్?రావుకు బెదిరింపు ఫోన్? కాల్? రావడంతో రాష్ట్ర డీజీపీతో పాటు సంగారెడ్డి, మెదక్ ఎస్పీలకు ఆయన ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఆర్మ్?డ్? సిబ్బందితో పాటు ఎస్కార్ట్? వాహనంతో రక్షణ కల్పించారు. రెండు రోజుల క్రితం యశోద హాస్పిటల్?లో చేరిన రఘునందన్? రావు కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు మళ్లీ బెదిరింపు ఫోన్?కాల్?లు రావడం కలకలం రేపింది. దీంతో రఘునందన్?రావు హాస్పిటల్? నుంచే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మౌలిక సదుపాయాలు పరిశీలించిన కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 29,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి పరిధిలోని మల్లికార్జున నగర్ లో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకరగా అదివారం రోజు మల్లికార్జున్ నగర్ కాలనీ వెళ్ళి కాలనీ వాసులతో పరిశీలించి సదురు అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా డ్రైనేజీ, సీసీ రోడ్స్ మంజూరు చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, సిద్దనోల్ల సంజీవ రెడ్డి, శివ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అభినవ యువగళం సాయిచంద్

### -మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**టీ మీడియా, జూన్ 29, ఆత్మకూర్ :**వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రములో గాయకుడు సాయచంద్ విగ్రహ ఆవిష్కరణ, రెండవ సంస్మరణ కార్యక్రమం లో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొని కాంశ్య విగ్రహ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ఉద్యమం ఎగిసిపడే తరుణంలో తన మాట పాట ఆట అనే అభ్యుదయ గాన విద్వాంసుడు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన యువ స్వరం సాయిచంద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ముఖ్య మంత్రులు సైతం తెలంగాణ అంటే నిన్ను చంపేస్తాం అని ఎన్నోసార్లు భయపెట్టించిన భయపడని గళం ఆయనకే సొంతం. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూసాయి గాయకూడే కాదు ఉద్యమకారుడు. కోట్ల మంది హృదయాలు సాయిచంద్ నిలిచాడు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో నడిచిన వ్యక్తి సాయిచంద్ అని, తెలంగాణ కొరకు మూడుసార్లు జైలుకి వెళ్లిన వ్యక్తి అని, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నిలచిన నిజమైన ఉద్యమకారుడని, కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం అంటే తెలంగాణ లేకుండా చేయడమేనని, ప్రతి సభలో సాయి ని గుర్తు చేసుకుంటున్నానని సాయి చందు ఘన నివాళులు తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల కి ఉచితంగా ఇసుక

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా, జూన్ 29, ఖమ్మం:**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు.

**ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు**
పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సోలార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 26,మేడ్చల్:**



కొంపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న గార్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహజ వనరులైన సౌరవిద్యుత్ ను అందరూ వినియోగించుకోవడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొక్కలతండాలో ఘనంగా బోనాల వేడుక

**టీ మీడియా, జూన్ 29, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి మండలం బొక్కలతండా గ్రామంలో ఆదివారం ఆషాఢమాస బోనాల వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామదేవతలైన బొడ్రాయి కి మహిళలు జలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా మేళతాళాలు, డప్పు నృత్యాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ముత్యాలమ్మ అమ్మవార్లకు పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. బోనాల వేడుకల్లో దేవతామూర్తుల వేషదారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, మాలోత్ భావుసింగ్, అజ్మీర నారాయణ, మాలోత్ పత్య, వాంకుడోత్ బాబులాల్, భూక్య హతిరాం, హలావత్ రాంబాబు, కుమార్, లక్మ , హాట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ కేంద్రంగా మిట్టగూడెం

- వీరస్వామి ఎంఈఓ

**టి మీడియా, జూన్ 29, పినపాక ప్రతినిధి:**



తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ కేంద్రంగా అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారని మండల విద్యాశాఖాధికారి వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేకించి విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు, చదువు మీద ఆసక్తి ఉన్నా పాఠశాలకు వెళ్లలేని వారు, ప్రమోషన్ల కోసం వేచి చూసే ఉద్యోగులు ఎవరైనా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పదవతరగతి, ఇంటర్మీడియట్ కి సంబంధించిన అడ్మిషన్ ఆన్ లైన్ చేయుటకు పుట్టిన తేది రుజువు కొరకు అభ్యాసకుని యొక్క పాఠశాల రికార్డ్ షీట్/టి.సి/స్టడీ సర్టిపికెట్ లేదా మున్సిపల్ అధికారి/తహశీల్ దారు/జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ జారీ చేసిన పుట్టిన తేది అటెస్టెడ్ కాపీ అభ్యాసకులు పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు ఆగస్టు31 నాటికి 14 సంవత్సరాలు నిండాలని, ఇంటర్మీడియట్ అర్హతకు 15 సంవత్సరాలు వయసు నిండాలని తెలిపారు.కుల ధృవీకరణ సర్టిపికెట్,పి హెచ్ సర్టిపికెట్, టి ఒ సి ఉన్నట్లు అయితే దానికి సంబంధించిన మెమో,ఆదార్ కార్డ్,అభ్యాసుకుని పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో,అభ్యాసకుని సంతకం తో అన్ని రెండు సెట్లుగా అటెస్టెడ్ చేయించుకుని స్టడీ సెంటర్ నందు పొందుపరచాలని అన్నారు. వివరాలకు 9959087110 సంప్రదించాలని, మండలంలోని గృహిణులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఎవరైనా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం, గుంతతాండాకు చెందిన కేతవత్. బోజ్యా కుమార్తె కేతావత్.పద్మ ఇటీవల జరిగిన జె.ఈ.ఈ పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్ట్రములో 1558 ర్యాంక్ సాధించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో పద్మను ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే రాబోవు భావితరాలకు ఆదర్శ ప్రాయులుగా నిలుస్తారని అన్నారు. ఉన్నత విద్యకోసం తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట అడ్వకేట్ అశోక్ రావు, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, వసేరం నాయక్, శంకర్, కిషన్, నార్య తదితరులు పాల్గొన్నారు.



**స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఉండవు**
ప్రజలలో విశ్వాసం,పార్టీ పట్ల నిబద్ధత నాయకుని పట్ల విధేయత ఉన్నవారే అభ్యర్థులు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ముఖ్యఅతిథిగా పి.రమేష్ గౌడ్ అధ్యక్షతన పట్టణ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశములో మాజీ రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మెన్,ప్రముఖ గాయకులు సాయిచంద్ ద్వితీయ వర్థంతి సందర్భంగా వారికి మౌనం పాటించి సంతాపం, నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని ఉన్న కొద్ది సమయములో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించామని నాయకులు వార్డులో పర్యటించి మనం చేసిన అభివృద్ధి గుర్తుచేయాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తదితరులు ఎన్నికల వ్యూహాలను వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కురుమూర్తి యాదవ్, విజయ్ కుమార్, గంధం. పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్, సమద్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్,స్టార్. రహీమ్, సయ్యద్.ఇమ్రాన్, జహంగీర్, న్యాయవాది శేశిభూషణ్ , బీచ్చుపల్లి యాదవ్, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, సయ్యద్.జెమీల్, నందిమల్ల.రమేష్, అరీఫ్,పాషా, నందిమల్ల.సుబ్బు, మంద.రాము,పెద్దముక్కల.రవి, గాలిగల క్రాంతి కుమార్, గొర్ల ప్రేమ్ , సోషల్ మీడియా కార్తీక్, అఖిలేందర్, బాగ్యరాజ్,కుమ్మరి. రామస్వామి, తోట.శ్రీను, మహిళా నాయకురాలు నాగమోని. నాగమ్మ, సాయి లీలా, కవిత నాయక్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో భారీగా చేరికలు**
పట్టణములో 12వార్డ్ (రాజానగరం) నుండి బి.జె.పి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరినారు. వారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బి.జె.పి. నుండి కమ్మరి.రఘు,యువ మోరచ కార్యదర్శి,ఎం.వంశీ,నక్క.రాజ్ కుమార్, వడ్డే.అంజి, గణేశ్,కృష్ణ,యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నుండి నక్క.విజయ కుమార్,వడ్ల.రవి కుమార్, నరేష్,మోహన్,రఘు తదితరులు ఉన్నారు.

**సాయిచంద్ కునివాళులు**
ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సాయిచందు ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకులతో కలసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఉచిత వ్యాధి నిర్ధారణ, చికిత్స, శిబిరం

**టి మీడియా, జూన్ 29,భద్రాచలం:**
భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, వికాసా తరంగణి భద్రాచలం, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లైన్స్ క్లబ్ జటాయువు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యు ఎస్ ఎ వారి సహకారంతో ఎమ్ ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ మరియు పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి బృందంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స ,ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలి

- **దయానంద్ ముదిరాజ్**

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో వనపర్తి ప్రజా సేవకులు దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పట్టణ కాలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచాలని కోరారు. రానున్న వర్షాకాలంలో ఇండ్ల మధ్య ఉన్న డ్రైనేజ్ కాలువల పై అధికారులు దృష్టి సారించాలని కోరారు. పలు కాలనీలో డ్రైనేజీ లలో అధిక శాతం చెత్త పేర్కొనడం తో దుర్వాసన, దోమల బెడద వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలుస్తుంది. హెూటల్స్, షాపింగ్ మాల్స్ కొంత సిబ్బంది భాధ్యత రహితంగా చెత్తను డ్రైనేజ్ వెయ్యడం ద్వారా నాళాలు పేరుకుపోతున్నాయి. కావున అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని కోరుతూ పలు కాలనీలలో సి. సి రోడ్లపై ఇష్టారీతిన త్రవ్వకాలు చేసి వాటిని పునరుద్దరణ చెయ్యడం లేదని సి. సి రోడ్లు ధ్వంసం చేస్తున్న వారికి అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారు. అనుమతి లేకుండా సీసీ రోడ్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు ఇప్పటికే కొన్ని కాలనీలు గుంతల మాయంగా మారాయనీ తెలిపారు.



## టీ మీడియా కథనానికి ట్రాఫిక్ పోలీసుల స్పందన

- **స్వచ్ఛందంగా గుంతల మరమ్మతులు**


టీ-మీడియా

2 శుక్రవారం 13.06.2025 మెయిన్

గుంతలతో అధ్వానంగా తయారైన రోడ్లు



**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
టీ మీడియా దినపత్రికలో గుంతలతో అధ్వానంగా తయారైన అని జూన్ 12 ప్రచురితమైన కథనానికి స్పందించిన ట్రాఫిక్ పోలీసులు స్వచ్ఛందంగా గుంతల రోడ్డును మరమ్మతులు చేశారు. పేరు గొప్ప తీరు దిబ్బ చూడడానికి వనపర్తి జిల్లా కేంద్రం కానీ ప్రతి నిత్యం ప్రయాణికులు రద్దీగా ఉండే జిల్లా కేంద్రంలోని నడి ఒడ్డున ఇందిరాపార్క్ పక్కల గత కొన్ని నెలల నుంచి రోడ్డు గుంతలు పడి ప్రజల ప్రాణాలకు ముప్పు జరిగే విధంగా ఉన్న రోడ్డును వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచనల మేరకు వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర తో పాటు ట్రాఫిక్ కానిస్టేబుల్ రవి గౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ డ్రైవర్ హెూంగార్డు రాజేష్ తో పాటు మరికొంతమంది ట్రాఫిక్ పోలీసులు అధ్వానంగా ఉన్న గుంతలు పడి వాహన దారులకు ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉన్న ఈ రోడ్డును ఆదివారం ట్రాఫిక్ పోలీసులు మానవత్వం చాటుకొని రోడ్డు మరమ్మతు చేయడం విశేషం ట్రాఫిక్ పోలీసులు చేసిన కృషిని ప్రజలు ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. బాధ్యతగల సంబంధిత రోడ్ల శాఖ అధికారులు మున్సిపల్ శాఖ అధికారులకు ఈ కార్యక్రమం సిగ్గుచేటు అని పలువురు అంటున్నారు. ఇంత గొప్ప బహుత్తర కార్యక్రమానికి ఎవరు చేయలేని సాహసం కృషి ట్రాఫిక్ పోలీసులు చేసి చూపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతంలో నిత్యం జిల్లా స్థాయి అధికారులు రాజకీయ నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు చూసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని పలువురు అంటున్నారు. నిత్యం ట్రాఫిక్ లో ఉంటూ ట్రాఫిక్ సమస్యలను నిర్మూలిస్తూ దుమ్ము, దూళికి, ఎండకు వర్షానికి అనేక బాధలు పడుతున్న ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర తో పాటు ట్రాఫిక్ పోలీసులు రవి గౌడ్ ,రాజేష్, తదితరులను అభినందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

- **ఓరుగంటి బిక్షమయ్య,**



**టి మీడియా, జూన్ 29, పినపాక ప్రతినిధి:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేడు (సోమవారం) అశ్వాపురం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అశ్వాపురం, తురుముల గూడెం, గొల్లగూడెం గ్రామపంచాయతీల పరిధిలో సుమారు 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం సంద్రలబోడు గ్రామపంచాయితీలో సుమారు 2 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్ కు శంకుస్థాపన, సంద్ర లబోడు, చింతిర్యాలగూడెం, చింతిర్యాల, మంగలిచలక గ్రామాలలో సుమారు 23 లక్షల విలువైన సీసీ రోడ్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం మల్లెలమడుగులో ప్రైవేట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు.. ఎమ్మెల్యే పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జూదం,పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- **ఎటపాక ఎస్సై అప్పల రాజు**



**టి మీడియా, జూన్ 29, ఎటపాక:**
ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో జూదం,పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై అప్పల రాజు ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన జూదం,పేకాట, కోడిపందాలు ఎవరైనా నిర్వహించినట్లు సమాచారం తెలిసినా నిర్వాహకులు మరియు పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో జరుగుచున్న అసాంఘిక కార్యకలాపాలకు సంబందించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందించాలన్నారు.

## నివాళులు అర్పించిన ఎం.డి ఆఫ్రోజ్

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణ 11వ వార్డు కి చెందిన కీ''శే సదుర్ల సత్యం అనారోగ్యం తో చికిత్స పొందుతూ మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకొని పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడం జరిగింది.



## ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు

- **పేరుకే నిషేధం,మురుగునీటి సరఫరాకు అడ్డు**

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లపై అవగాహన కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. ఏ వస్తువు ఇంట్లోకి వచ్చిన వాటితో పాటు ప్లాస్టిక్ వస్తువులు కూడా ఇంట్లోకి సులువుగా వస్తున్నాయి. పాలిథిన్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు అవ్వాలి అనే నినాదం ప్రాధాన్యత కనిపించడం లేదు. విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతాం, ప్రజలు ప్రత్యామ్నాయ పక్ష, నూలు బట్ట సంచులు, బ్యాగులను వినియోగించాలి అంటూ అధికార యంత్రాంగ నేతలు చెప్పడమే కానీ ఆచరణలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. క్షేత్రస్థాయిలో వాటిని కట్టడి చేయడంలో అవగాహన కల్పించడంపై సరైన దృష్టి సారించక, తనిఖీలు లేద ఇష్టారీతిగా అమ్మకాలు, వినియోగం గతంలో లాగే జోరుగా సాగుతున్నాయి. దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలి. నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి ప్లాస్టిక్ విక్రయిస్తూ పట్టుబడితే జరిమానా విధించాలి. అప్పటికీ ప్లాస్టిక్ అమ్మకాలు సాగిస్తే దుకాణాన్ని సీజ్ చేసి, ట్రేడ్ లైసెన్సును రద్దు చేయాలి. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం వున్న ప్లాస్టి కప్పులు, గ్లాసులు, పేపర్ టిఫిన్/, భోజనం ప్లేట్లు,బయోడిగ్రేడబుల్ కవర్లు వాడాలి. త్వరగా మట్టిలో కలిసిపోయే బయోడిగ్రేడబుల్ కవర్లను మాత్రమే వాడాలి. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా రెండు బృందాలుగా ఏర్పడి దుకాణాల్లో తనిఖీలు చేయాలి.



**మురుగునీటి సరఫరాకు అడ్డు**
బహిరంగ ప్రదేశాలు ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి కనిపిస్తున్నాయి. వినియో గదారులు పాలిథిన్ కవర్లను ఇష్టారీతిన వాడేసి ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. వర్షాకాలం వరద నీటికి ప్లాస్టిక్ కవర్లు కొట్టుకువచ్చి మురుగు కాలువలు, కెనాళ్లలో చేరి నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతున్నాయి. మురుగునీరు సరఫరా కాకపోవడంతో వరద నీరు రోడ్లపై చేరుతోంది. వీటిని తొలగించడం పారిశుధ్య కార్మికులకు ఇబ్బందిగా మారుతుంది. వినియోగ దారుల నిర్లక్ష్యలు అధికారుల అలసత్వం ఎక్కువగా ప్లాస్టిక్ వాడకం వర్షాకాలంలో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. 120 మైథాన్ కంటే తక్కువ మందం ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని విషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నిషేధంపై యంత్రాంగం కొద్ది రోజులు చిరు వ్యాపారులపై జరిమానాలు విధించి అనంతరం మరచిపోయారు. నాలుగు రోజులు హడావిడి అని అటు వ్యాపారులు, ఇటు ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదు. స్వచ్ఛందంగా వినియోగాన్ని ఆపాలి. షాన్డీర్ బదులు ఇతర వస్త్రం. నూలు బట్ట సంచులు వాడాలి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి వందరోజుల కార్యక్రమంలో భాగంగా కాటన్ సంచులు, జూటు నంచుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రతి 15 రోజులకు ఒకసారి వాణిజ్య వ్యాపార దుకాణాల యజమానులకు 120 మైక్రాన్ రంటే తక్కువున్న ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని తెలపాలి.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదోళ్లకి కొండంత ఆసరా

- **ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**
ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 36 చెక్కులను 10,29,500 /-రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగు తుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా మానవతాదృక్పథంతో అందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుఅందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లెల చిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి .పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కోళ్ల వెంకటేష్, రాగి వేణు, మణిగిల్ల బాలరాజు, గోవింద్, రాములు,శాంతన్న, పెద్ద కోటయ్య,రఘు , కొండ రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సహదేవుడు ,అబ్దుల్లా , విజయబాబు,గోవర్ధన్, నందిమల్ల సందీప్ , పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

**టీ మీడియా , జూన్ 29 పెద్దపల్లి బ్యూరో:**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై శనివారం కొందరు దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని టి యు డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు బాలే శివప్రసాద్ ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్ధనీయం కాదని కార్యాలయం బయట నిలిపిన రెండు కార్లను ధ్వంసం చేయడం తలుపులు పగలగొట్టి దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడం కంప్యూటర్లు కుర్చీలను చిందరవందర చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని పేర్కొన్నారు. అడ్డుకోబోయిన ఉద్యోగులను తోసి చానల్ సిఎండి వంశీ ఆచూకీ చెప్పాలని భయపెట్టి ఆందోళన చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాపై ఎవరు దాడి చేసిన ఉపేక్షించేది లేదని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.



## డా.జి.వివేక్ వెంకటస్వామికి ఘన సన్మానం

**టీ మీడియా, జూన్ 29, మేడ్చల్:**
హైదరాబాద్‌లోని సోమజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా భీమ్ సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కి ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక న్యాయం, శ్రమజీవుల సంక్షేమం కోసం పునరంకితంగా పనిచేస్తాను. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన సామాజిక ఉద్యమాల బలం ఎప్పటికీ మర్చిపోలేను. ప్రభుత్వం లోపల నుంచే సామాజిక న్యాయం సాధించడానికి నన్ను ప్రజలు నియమించారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అని పేర్కొన్నారు. భీమ్ సైనిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కలకోట సత్యనారాయణ కార్యకర్తలు, సంఘ నాయకులు, యువత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జూలై 1 నుంచి సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల సమ్మె

**టీ మీడియా, జూన్ 29,హైదరాబాద్:**
తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల అసోసియేషన్జూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టనుంది. ఈ మేరకు టీఎస్ఆర్డీఏ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఎన్నోసార్లు ప్రభుత్వం, వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రుల్లో పని చేస్తున్న ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్టైపెండ్ పెంపు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, అలాగే రెసిడెంట్‌ల ఉద్యోగ కాలాన్ని కొనసాగించేందుకు కీలకమైన ఎక్స్‌టెన్షన్ జీవో ఇంకా విడుదల చేయబడలేదని వాపోయారు. అధికారులతో చేసిన అనేక ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు జూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. అత్యవసర వైద్య సేవలపై సమ్మె ప్రభావం ఉండదని, తమ డిమాండ్లు నెరవేరిన తరువాతే సమ్మెను విరమిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి, వైద్య సేవలలో అంతరాయం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మధిరలో డిప్యూటీ సీఎం షాడోల పరిపాలన

- **లింగాల కమల్‌రాజు**

**టీ మీడియా, జూన్ 29,బోనకల్లు :**
మధిరలో డిప్యూటీ సీఎం షాడోలు పరిపాలన చేస్తున్నారని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. ఆదివారం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 19 నెలలు అయినప్పటికీ ప్రజలకు ఒరిగిన ప్రయోజనం శూన్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 90 రోజుల్లో 420 హామీలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. ఈ హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, విమర్శించినా వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో రాసిచ్చిన స్క్రిప్ట్ ఆధారంగా మహా టీవీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై వ్యక్తిగతంగా ఆరోపణ చేస్తూ ప్రచారం చేయడం దారుణం అన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు వ్యవహరిస్తున్న సోషల్ మీడియాపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. పోలీస్ అధికారులు వాస్తవాలను పరిశీలించి కేసులు నమోదు చేయాలే తప్పా కాంగ్రెస్ నాయకులు చెప్పారు కదా అని కేసు నమోదు చేస్తే రాబోవు రోజుల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, రైతు బంధు మాజీ కన్వీనర్ వేమూరు ప్రసాద్, నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, పారా ప్రసాద్, జెర్రిపోతుల రవీందర్, వంగాల కృష్ణ, గొల్లమందల రాజారావు, ఏడుకొండలు, అనంతరామయ్య పాల్గొన్నారు.



## మీ రాజకీయం కోసం మా కుటుంబాన్ని లాగవద్దు

- **పుట్ట మధు ఖబర్దార్**

**టీ మీడియా జూన్ 29 మంథని:**
మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మంథని మాజీ సర్పంచ్ ప్రచార కమిటీ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం నాయకులు మంథని సమ్మయ్య మాట్లాడుతూ మంథని సమ్మయ్య మాట్లాడుతూ నీ రాజకీయాల లబ్ధి కోసం మా కుటుంబాన్ని రోడ్డుమీదికి లాగా వద్దంటూ, మా తమ్ముడు పోయిన బాధలో మేము ఉంటే మమ్మల్ని ఆసరా చేసుకుని కపట ప్రేమ చూపుతూ పబ్బం గడుపుతూ రోజుకో చోట ప్రెస్ మీట్ పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టవద్దు అని హెచ్చరించారు. ఇంకోసారి మా కుటుంబ పేరు తీస్తే పుట్ట మధు ఖబర్దార్ అని సమ్మయ్య అన్నారు. మంథని పట్టణంలో ప్రెస్ మీట్ పెడితే ఎవరు చూడడం లేదని హైదరాబాద్ గోప్పలకు పోయి ప్రెస్ మీట్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న పుట్ట మధు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. మంథని ప్రాంతం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలందరూ చూస్తావున్నారు నిన్నటి రోజున దాదాపు 300 కోట్ల తోటి రోడ్లు, వంతెనలు, మంథని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాం. రానున్న రోజులలో మంతిని ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మేము కరాకండిగా చెప్తా ఉన్నాం. నీ మోసపూరిత మాటలు ప్రజలు ఎవరు నమ్మడానికి సిద్ధంగా లేరని ప్రజలందరూ చైతన్యవంతులు కాబట్టే స్వర్గీయ శ్రీపాద రావు గారి తనయులు శ్రీధర్ బాబు గారి వెంట ముందుకెళ్తున్నారని వారు అన్నారు. ఎంపీ వంశీ కృష్ణ గురించి ప్రోటోకాల్ ప్రోటోకాల్ అంటూ ప్రతిసారి కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టాలని చూస్తున్న మీ దుర్బుద్ధిని ప్రజలందరూ గమనిస్తూ ఉన్నారని తెలియజేస్తున్నాం. మీకు వంశీకృష్ణ మీద ప్రేమ ఉంటే మంథని మొత్తం వంశీకృష్ణ ఫ్లెక్సీలు పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నరసింగరావు,జిల్లా కార్యదర్శి కుదుదుల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్,జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరేళ్ళ కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు నాగెల్లి జానీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్ ఖాన్, పేరవేన లింగయ్య, దొరగొర్ల శ్రీనివాస్, కొండ మహేందర్,తోకల మల్లేష్, పుట్ట సుధాకర్, అక్కపాక సదయ్య,యూత్ కాంగ్రెస్ ఆరేళ్ళ వరుణ్, బూడిద రమేష్, జంజర్ల నరేష్, నరమల రణధీర్ పాల్గొన్నారు.

